

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 297 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 7-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు




## ఔటర్ నిర్వహణ బాలేదు..

**- కాంట్రాక్టర్ కంపెనీపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం - ఒకే గొడుగు కిందకు ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు - భూసేకరణ, రుణాలు, నిర్వహణ దానికిందే.. - ఫ్యూచర్‌సిటీ రోడ్డు డిసెంబరు 9కి పూర్తవ్వాలి - రోడ్ల నిర్మాణంపై సమీక్షలో సీఎం ఆదేశాలు**

**హైదరాబాద్, ఆగస్టు 6 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రగతికి కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ ఏ మాత్రం బాగోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఉన్నారని సీఎం మండిపడ్డారు. ఓఆర్ఆర్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ముఖ్యమంత్రి ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య రోడ్ల అభివృద్ధి గురించి హెచ్ఎండీఏ, హెచ్ఎంఆర్‌డీసీఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, ఈ రెండింటికీ అనుసంధానంగా కొత్తగా నిర్మించే రేడియల్ రోడ్లు... వీటన్నింటినీ ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. భూసేకరణ, రుణాలు, రోడ్ల నిర్వహణను కూడా ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. అప్పుడే సమన్వయం తేలికవుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు టీడీఆర్ బాండ్ల పైన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం తన అవసరం

3లో



## గొడ్డలి పార్టీ.. క్రిమినల్స్ తయారీ అడ్డా!

**- పరామర్శల పేరుతో జగన్ విధ్వంసం: సీఎం**

**హైదరాబాద్, ఆగస్టు 6 (వన్‌నేషన్):** గంజాయి బ్యాచ్‌ను వెంటేసుకుని తిరుగుతూ.. వారిని జెన్‌జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ పరామర్శల పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని, దేవరపల్లి పర్యటనలో అడవి పందులు పొలాల్ని నాశనం చేసినట్లు గొడ్డలి పార్టీ నేతలు చిరువ్యాపారుల దుకాణాలను, పొగాకు రైతుల కష్టాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు. రాజకీయ పార్టీ ముసుగులో.. క్రిమినల్స్ తయారీ అడ్డాగా గొడ్డలి పార్టీ మారిందన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం క్యాబినెట్ సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చ అనంతరం సీఎం సహచర మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్ పరామర్శ యాత్రలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పరామర్శ ముసుగు తగిలించుకుని గొడ్డలి పార్టీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు. 'దేవరపల్లిలో ఓ మహిళ చిరువ్యాపారం చేసుకుంటూ పొట్టపోసుకుంటుంటే ఆమె దుకాణాన్ని కూడా ధ్వంసం చేశారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లోనూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారు. గొడ్డలి పార్టీ మీటింగ్ అంటే మందు తాగించడానికి లైసెన్స్ ఇచ్చినట్లు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. జనాల్ని తాగించి తరలించుకొస్తున్నారు' అని దుయ్యబట్టారు. డీఎస్సీపై గొడ్డలి పార్టీ చేస్తున్న యాగీని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. డీఎస్సీపై ఏడాది తర్వాత ధర్నాలు చేయడం ఏమిటన్నారు. పారదర్శకంగా నిర్వహించామనే అసూయతో గొడ్డలి పార్టీ కుట్రలు పన్నుతోందని.. న్యాయస్థానాల్లో 300 పైచిలుకు కేసులు వేసింది. వాటిని కోర్టులు

3లో

## పంద్రాగస్టున స్మార్ట్ రేషన్ కార్డులు!

**- 1.05 కోట్ల కుటుంబాలకు పంపిణీ - సంగారెడ్డిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ - అదేరోజు 119 నియోజకవర్గాల్లో అందజేత - డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ తరహాలో రూపకల్పన - పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలని - అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, ఆగస్టు 6 (వన్‌నేషన్):** రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు సర్కారు 'స్మార్ట్ రేషన్ కార్డులు' ఇవ్వనుంది. ఈ మేరకు 1.05 కోట్ల కుటుంబాలకు ఆగస్టు 15న కార్డులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ లబ్ధిదారులకు ప్రత్యేకంగా కార్డులంటూ ఏమీ ఇవ్వలేదు. గత లబ్ధిదారులు, కొత్తగా ఎంపికైన లబ్ధిదారులు ఆహార భద్రత కార్డులను ఆన్‌లైన్ ద్వారా జిరాక్స్ తీసుకొని, లామినేట్ చేసి దాన్నే కార్డుగా వినియోగిస్తున్నారు. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పాత, కొత్త రేషన్ కార్డుదారులందరికీ కూడా స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పలు నమూనాలను పరిశీలించి.. కార్డుల డిజైన్ పూర్తి చేసింది. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఆర్సీ, డెబిట్, క్రెడిట్ కార్డుల తరహాలోనే సార్ట్ రేషన్ కార్డులను తయారు చేయించింది. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభిస్తారు. సంప్రదాయం ప్రకారం.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాయం త్రం లోక్ భవన్‌లో 'ఎట్ హోం' నిర్వహిస్తారు. సాయంత్రం 5:30కు జరిగే ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. దీంతో సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా స్మార్ట్ కార్డుల పంపిణీని సంగారెడ్డిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల దాకా నిర్వహించేలా షెడ్యూల్‌ను ఖరారు

3లో

## ఏపీ హస్తకళలపై క్యూఆర్ కోడ్

**- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనతో లేపాక్షి నిర్ణయం**



**అమరావతి, ఆగస్టు 6 (వన్‌నేషన్):** ఆంధ్రప్రదేశ్ హస్తకళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా లేపాక్షి ప్రత్యేక కార్యాచరణ మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ప్రతి కళాఖండం, కళారూపం పూర్తి వివరాలు తెలిసేలా, దాన్ని రూపొందించిన కళాకారుడికి తగిన గుర్తింపు లభించేలా ప్రత్యేక క్యూఆర్ కోడ్ వ్యవస్థను తీసుకురావాలని పవన్ కల్యాణ్ ఇటీవల నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవం సందర్భంగా సూచించారు. దీంతో ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ కేవలం నెల రోజుల వ్యవధిలో దేశంలో తొలిసారిగా హస్తకళలకు క్యూఆర్ కోడ్ వేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కళ–ఉత్పత్తి–వివరాలు తెలిపేలా ఈ క్యూఆర్ కోడ్‌ను తీసుకొచ్చారు. వస్తువుపై ఉన్న కోడ్‌ను మొబైల్‌తో స్కాన్ చేస్తే ఆ కళాఖండానికి సంబంధించిన పూర్తి వివరాలను సెకన్లలో తెలుసుకోవచ్చు. ఆ వస్తువు చరిత్ర, సాంస్కృతిక విశిష్టత, తయారు చేసిన కళాకారుడి పేరు, వారి నైపుణ్యం, తయారు చేయడానికి వారు పడిన కష్టం, ఉపయోగించిన ముడిసరుకు, తయారీకి పట్టిన సమయం, వస్తువు కొలతలు వంటి వివరాలతోపాటు, దాని భౌగోళిక గుర్తింపు సమాచారం అందుబాటులో ఉంటుంది. మొదటి దశలో బొబ్బిలి వీణ, సంపూర్ణ రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణలీలా, మత్స్యావతారం కలంకారి పెయింటింగ్స్, సవర ఆదివాసి పెయింటింగ్స్ సహా 8 ఐకానిక్ హస్తకళా ఉత్పత్తులకు క్యూఆర్ కోడ్ ప్రొఫైల్స్‌ను అధికారులు కేటాయించారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని హస్తకళా ఉత్పత్తులు, కళాకారుల క్లస్టర్లకు ఈ విధానాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# నిరుపేదలకు అల్పాహారం దుప్పట్ల పంపిణీ

## ఆనందం వ్యక్తం చేసిన నిరుపేదలు



హైదరాబాద్, ఆగస్టు 6 (వన్‌నేషన్): సమాజంలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో మానవతా విలువలలో కాపాడడంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి) ఎప్పుడూ ముందుంటుందని సంస్థ జాతీయ వైస్ చైర్మన్ రాజు తెలియజేశారు మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో ముందుకు వెళుతున్న మనీ ఆ కార్యక్రమంలో భాగంగా పేదలకు అల్పాహార పంపిణీ చలి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని సమాజంలో ఆకలితో ఉన్న వారిని నిరుపేద వారిని గుర్తించి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ పర్యవేక్షణలో ముందు ముందు ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టి సమాజ సేవ చేస్తామని తెలిపారుఅతి తొందరలో మెడికల్ క్యాంపస్ నిర్వహిస్తామని తెలిపారు కౌన్సిల్ జాయింట్ సెక్రెటరీ రమాదేవి ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొని పేదలకు సేవలు అందించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ కి నివాళులు అర్పించిన ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 6 (వన్ నేషన్): తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రముఖ విద్యావేత్త,ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఎల్బినగర్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని,ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం,త్యాగం,నిబద్ధత ఎప్పటికీ మరువలేనివని తెలిపారు.జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,అందోజు సత్యంచారి,పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని జయశంకర్ కు ఘన నివాళులర్పించారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 06 (వన్ నేషన్): తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చూపిన దార్శనికత, చేసిన ఉద్యమం, అందించిన స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం ఆయన సేవలను ఎన్నటికీ మరువదని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సల్వ చారి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 6 (వన్ నేషన్): మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ ఫేస్ వన్ నందు శ్రీ బంగారు పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయం కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి మరియు దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయానికి 38,500 చెక్కు మంజూరు..

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ




కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 6 (వన్‌నేషన్): ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగ తెలంగాణ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, టి పి సి సి ఉపాధ్యక్షులు , కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మూసాపేట్ గాంధీ బొమ్మ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని సప్పిడి భాస్కర్ మరియు సప్పిడి వినీత్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఆషాఢ బోనాల పండుగ మన ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే మహోన్నత ఉత్సవమని అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలంతా ఐకమత్యంతో, భక్తి శ్రద్ధలతో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సప్పిడి భాస్కర్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని ప్రజా ప్రభుత్వం తరపున శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.38,500 ఆర్థిక సహాయంగా చెక్కు మంజూరైనందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పటోళ్ల నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు, డివిజన్ అధ్యక్షులు తూము సంతోష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు జోజమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, బాల్ రాజ్, జయమ్మ, పుష్పా మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ప్రొఫెసర్ జయశంకర్: బండి రమేష్



కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 6 (వన్‌నేషన్): తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో పోరాడిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించి, ప్రజల్లో ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ ని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసి, గ్రామం నుంచి నగరం వరకు ప్రతి తెలంగాణవాసి హృదయంలో ఉద్యమ జ్వాలను రగిలించిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా చివరి శ్వాస వరకు అవిశ్రాంతంగా శ్రమించిన జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కలలుగన్న సమానత్వ తెలంగాణను నిర్మించడం, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశాల్, సంతోష్, గోవింద్, బాలరాజు, నర్సింగరావు, ప్రభాకర్, సలీం, లక్ష్మీనారాయణ, యాదగిరి, ప్రకాష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి డెఫ్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన బూర్చు గోపి




ఎల్బీ నగర్, ఆగస్టు 6 (వన్‌నేషన్): జాతీయస్థాయి డెఫ్ సీనియర్, జూనియర్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో కొత్తపేటకు చెందిన బూర్చు సురేశ్, అనూష దంపతుల కుమారుడు మాస్టర్ బూర్చు గోపి బ్యాడ్మింటన్లో జూనియర్ బాయ్స్ సింగిల్స్, డబుల్స్ అండర్-19లో బ్రౌంజ్ మెడల్స్ సాధించి సత్తాచాటాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. తెలంగాణలోని మొయినాబాద్ లోనీ జ్వాలాగుట్ట బాడ్మింటన్ అకాడమీలో డెఫ్ ఎనేబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 రాష్ట్రాలకు జరిగిన 2026 సంవత్సర జాతీయ డెఫ్ సీనియర్, జూనియర్ స్పోర్ట్ ఛాంపియన్షిప్లో తాను మెడల్స్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తానని, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు. నా విజయంలో కీలక పాత్ర పోషించిన నాగోల్ కు చెందిన బీబీబీఏ ఆర్ త్రి బ్యాడ్మింటన్ కోచ్లకు, కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్షర విజేత రిపోర్టర్ చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**- వేడుకల్లో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు - వృత్తి నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్ష**



మహేశ్వరం, ఆగస్టు 06 (వన్ నేషన్) : అక్షర విజేత సీనియర్ రిపోర్టర్ దానప్పగారి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు, రిపోర్టర్లు పాల్గొని చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సహచర పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించారు. పాత్రికేయ వృత్తిలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ వృత్తి విలువలను కాపాడాలని సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు. ప్రజలకు వాస్తవాలను నిష్పాక్షికంగా చేరవేయడంలో పాత్రికేయుల బాధ్యత కీలకమని పేర్కొన్న వారు.. సమాజ ప్రయోజనాలే లక్ష్యంగా జర్నలిజంలో కొనసాగాలని సూచించారు. ఈ సందర్భంగా సహచర పాత్రికేయులు చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడక నర్సింహా, బంటు వెంకట్, మిద్దింటి ప్రభాకర్, విజేందర్, నగేష్, దానప్పగారి కిరణ్, వత్తుల భాస్కర్, అయిళ్ల నర్సింహా గౌడ్, రాజేశ్వరి, కృష్ణచారి, నర్సింహా, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ నిర్వహణ బాలేదు

(1వ పేజీ తరువాయి)

మేరకు సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతేతప్ప ప్రభుత్వానికి అవసరం లేకున్నా ఎవరైనా ముందుకొచ్చి భూములిస్తాం అంటే టీడీఆర్‌లు ఇవ్వొద్దని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అవసరార్థం తీసుకునే వాటికే టీడీఆర్‌లు వరిస్తాయని స్పష్టత ఇచ్చారు. టీడీఆర్ ప్రక్రియను మొత్తం ఆన్లైన్ చెయ్యాలని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా వ్యవస్థను రూపొందించాలని చెప్పారు.

### డిసెంబరు 9కి ఫ్యూచర్ సిటీకి రోడ్డు పడాలి

రేడియల్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు నిర్మిస్తున్న రేడియల్ రోడ్ 1 ను డిసెంబర్ 9 లోగా పూర్తి చేయాలన్నారు. రేడియల్ రోడ్ల నిర్మాణంలో అడ్డంకులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. రోడ్డు నిర్మాణం నాణ్యతలో రాజీ ఉండకూడదని, భవిష్యత్‌లో ఇబ్బంది రాకుండా రోడ్డు నిర్మాణంలో వాడే మట్టి విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్‌లకు ఇరువైపులా పచ్చదనం ఉండేలా చూసుకోవాలని చెప్పారు. బుద్వేల్ ఇంటర్ఛేంజ్ ట్రంపెట్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. బంజారాహిల్స్ నుంచి శిల్పా లే అవుట్ వరకు వేయనున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్ల నిర్మాణ పనుల్లో అధికారులు అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. రోడ్ల ప్లానింగ్ నిర్మాణంలో ట్రాఫిక్ విభాగాన్ని కూడా భాగస్వామ్యుల్ని చేయాలన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో మధ్యవర్తుల జోక్యాన్ని సహించవద్దని స్పష్టం చేశారు. కాగా, సీఎం రేవంత్‌ను తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా (టాసా) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీఓసీ) మేజర్ జనరల్ జి.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# గొడ్డలి పార్టీ.. క్రిమినల్స్ తయారీ అడ్డా!

(1వ పేజీ తరువాయి)

కొట్టేసి చీవాట్లు పెట్టినా ఆ పార్టీ నేతల తీరు మారడం లేదు. వారికి డీఎస్సీ రిజర్వేషన్లపై కనీస అవగాహన లేదు, అందుకే ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు' అని ధ్వజమెత్తారు. ఇంకా ఏమన్నారంటే..

అగ్రి బాధితులకు సత్వర న్యాయం..

అగ్రిగోల్డ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలి. బాధితులకు ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అడ్డుకునేందుకు కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించాలని చూస్తున్నారు. దీనిపై కఠినంగా ఉంటూ ఎక్కడికక్కడ అగ్రి ఆస్తులను సరైన రీతిలో వేలం పెట్టి బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలి. వేలంపాటలో సరైన ధర రాకపోతే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి. అగ్రి గోల్డ్ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. బాధితులు సుమారు 8 రాష్ట్రాల్లో ఉన్నారు. 15 ఏళ్లుగా వారు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలి.

# పంద్రాగస్టున స్మార్ట్ రేషన్ కార్డులు!

(1వ పేజీ తరువాయి)

చేశారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఒకేసారి స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా పరిపాలన, పౌరసరఫరాలశాఖ అధికారులు సమన్వయంతో కార్యక్రమం చేపట్టాలని, కార్డుల పంపిణీకి పక్కా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కొన్ని మార్గదర్శకాలనూ ఆయన జారీచేశారు. నియోజకవర్గాల వారీగా రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాలు రూపొందించాలని, వెరిఫికేషన్ చేయాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ, సురక్షితంగా నిల్వచేయటం, రవాణా చేయటం, సకాలంలో పంపిణీ కేంద్రాలకు చేర్చటంలో అధికారులు పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు, ఇతర అనుబంధ శాఖల అధికారులు స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# జయశంకర్ ఆశయాలు గద్దర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## టీజేఎస్ నేత సత్తూరి పుష్పనీలా గౌడ్




నాగోల్; ఆగస్టు, 6 (వన్ నేషన్): తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమానికి భావజాల దిశా నిర్దేశం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా, అలాగే ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా నాగోల్ లో తెలంగాణ మహిళా జన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్, గద్దర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే ప్రజా గాయకుడు గద్దర్ తన పాటలతో సామాజిక చైతన్యాన్ని రగిలించి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు కంబాలపల్లి శ్రీనివాస్ యాదవ్ డి లక్ష్మమ్మ జేబీ దీపారాణి, బి. రుక్మిణి మహిళా కార్యకర్త కే. ఉషారాణి పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి



మల్కాజిగిరి, ఆగస్టు, 6 (వన్ నేషన్): తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు అన్నారు. కళాశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, ఉద్యమానికి అందించిన సిద్ధాంతపరమైన బలం చిరస్మరణీయమని అన్నారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. అడవి రాజు, అర్థశాస్త్ర అధ్యాపకులు డా. ఎడ్ల ప్రదీప్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. శీలం యాదగిరి ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను వివరించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే గీతాలాపనతో జయశంకర్ సార్ కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ మల్లిక, కల్చరల్ విభాగ కో ఆర్డినేటర్ పి. శైలజ, డా హరిత, డా లలిత, ప్రొ వెంకట రెడ్డి, డా జగన్, వనజ, డా అహల్య, డా స్వాతి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.ం

# మానవసేవే మాధవసేవ అంటూ సేవా కార్యక్రమాలు ముందుంటున్న (ఎస్ జె డబ్ల్యూహెచ్ ఆర్ సి ) జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ రాజు

**- నిరుపేదలకు అల్పాహారం దుప్పట్ల పంపిణీ - ఆనందం వ్యక్తం చేసిన నిరుపేదలు**




హైదరాబాద్, ఆగస్టు 6 (వన్‌నేషన్): సమాజంలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో మానవతా విలువలలో కాపాడడంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి) ఎప్పుడూ ముందుంటుందని సంస్థ జాతీయ వైస్ చైర్మన్ రాజు తెలియజేశారు మానవసేవే మాధవసేవ అనే సంకల్పం తో ముందుకు వెళుతున్న మనీ ఆ కార్యక్రమంలో భాగంగా పేదలకు అల్పాహార పంపిణీ చలి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని సమాజంలో ఆకలితో ఉన్న వారిని నిరుపేద వారిని గుర్తించి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ పర్యవేక్షణలో ముందు ముందు ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టి సమాజ సేవ చేస్తామని తెలిపారుఅతి తొందరలో మెడికల్ క్యాంపస్ నిర్వహిస్తామని తెలిపారు కౌన్సిల్ జాయింట్ సెక్రెటరీ రమాదేవి ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొని పేదలకు సేవలు అందించారు

# ఉత్సాహంగా ఇంటింటికి తెలుగుదేశం



ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులకు గ్రామాల్లో ఘన స్వాగతం లభిస్తోంది. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ ఎమ్మెల్యేలు ప్రతి గడపకు వెళ్లి వారికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల వద్ద పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఇళ్లకు వస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులకు ప్రజలు వాడవాడనా ఎదురేగి స్వాగతం పలుకుతున్నారు. సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్న తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు అంటున్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యేలు తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు . ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం చంద్రబాబు నాయుడికి తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రజలు దీవిస్తున్నారు. గత తొమ్మిది రోజుల్లో 25లక్షల కుటుంబాలకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేరడం అరుదైన రికార్డుగా చెప్పవచ్చు.ఈ రికార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే సాధ్యమని చెప్పాలి.

ప్రజలకు ప్రభుత్వ విజయాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో వారు ఎదురవుతున్న సమస్యలు, ప్రజల సలహాలు మరియు అభిప్రాయాలను తెలుసుకుంటూ చాలా ఉత్సాహంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రజాసమస్యలను పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం ద్వారా మరింతగా పార్టీని ప్రజలకు దగ్గర చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం -- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం' కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా చాలా ఉత్సాహంగా సాగుతోంది. బుధవారంతో ఈ ప్రజా చైతన్య యాత్ర తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ తొమ్మిది రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాలనా విజయాలను వివరిస్తున్నారు.

### రికార్డు స్థాయిలో కుటుంబాల సంప్రదింపులు

ఈ ప్రచారంలో భాగంగా ఇప్పటివరకు దాదాపు 25 లక్షల కుటుంబాలను కూటమి శ్రేణులు నేరుగా కలిశాయి. కేవలం ఒక్క మంగళవారం నాడే రాష్ట్రవ్యాప్తంగా 3.03 లక్షలకు పైగా ఇళ్లను సందర్శించి, రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీలైన 'సూపర్ సిక్స్' పథకాల అమలు తీరును ప్రతి ఇంటికీ చేరవేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైతం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అధికార పక్షంలోని మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో ముందుకు వెళ్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ త్రిసభ్య కూటమి క్షేత్రస్థాయిలో అద్భుతమైన సమన్వయాన్ని ప్రదర్శిస్తోంది.

### క్షేత్రస్థాయిలో అలసత్వానికి తావులేదు

కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. పార్టీకి చెందిన అన్ని అనుబంధ విభాగాలు మరియు ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ప్రతి ఇంటి తలుపు తట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రజల నమ్మకాన్ని మరింత రెట్టింపు చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తున్నప్పుడు వైసీపీ పాలనకు,కూటమిప్రభుత్వ అభివృద్ధి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు స్పష్టంగా తెలియజేసినప్పుడు ప్రజలు ఆసక్తిగా ఆలకించడం విశేషం

ప్రత్యేకంగా సూపర్-6 హామీల అమలు ఈ ప్రచారంలో ప్రధాన అంశంగా నిలుస్తున్నది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి, విద్యార్థులకు విద్యా అవకాశాల విస్తరణ, సామాజిక భద్రత పథకాల వంటి అంశాలను ప్రజలకు తెలియజేస్తున్నప్పుడుకూటమి ప్రభుత్వంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నా.రు.మరో పదిహేను సంవత్సరాలు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని ప్రతి ఒక్కరు దీవిస్తున్నా రు.ప్రతి వర్గానికి ప్రభుత్వం అందించిన లబ్ధిని ఉదాహరణలతో ప్రజలకు తెలియజేస్తూ అభివృద్ధి అంశాల్లో అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతం, పోలవరం ప్రాజెక్టు పురోగతి, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల ఏర్పాటు, రోడ్లు, విద్య, వైద్యం, డిజిటల్ సేవల విస్తరణ వంటి అంశాలను కూడా ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నా.యి. .మొత్తానికి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది.చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనకు ఈ కార్యక్రమం అద్దం పడుతోంది.

వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# 'సేవకుడే నాయ కుడు' అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి



హైదరాబాద్, ఆగస్టు 6 (వన్‌నేషన్): నియోజకవరా ్గన్ని సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు మద్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో నాదర్‌గుల్ డివిజన్ పరిధిలో చేపట్టిన వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్) పంపిణీ రహదారుల్లో గుంతల పూడ్చివేత కార్యక్రమాలను గురువారం ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన వీధి దీపాల ఏర్పాటుతో పాటు రోడ్ల మరమ్మతులను స్వచ్ఛందంగా చేపట్టిన శశాంక్ రెడ్డిని ఆయన బృందాన్ని అభినందించారు. 'సేవకుడే నాయ కుడు' అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యటనలో భాగంగా సప్తగిరి, వైకుంఠపురం కాలనీల నివాసితులు పలు స్థానిక సమస్యలపై కేఎల్ఆర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఆయన, సమస్యలను త్వరలోనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, నవారు మల్లారెడ్డితో పాటు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, నాదర్ గోల్ డివిజన్ పొలిటికల్ కోఆర్డినేటర్ అంకం గారి వెంకటేష్ గౌడ్, నాదర్ గుల్ డివిజన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బడంగ్పేట్ డివిజన్ అధ్యక్షుడు బంగారి అశోక్, సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి ,పుట్టగల జగన్, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.



# వెజ్ బాస్కెట్ మినీ సూపర్ మార్కెట్ లో ప్రతి ఒక్క ఐటమ్ మంచి క్వాలిటీతో ఫ్రెష్ గా లభ్యం




మన్సూరాబాద్/ వన్ నేషన్ :మన్సూరాబాద్ సహారా రోడ్డు భారత్ పెట్రోల్ బంక్ వెనుకాల జడ్జెస్ కాలనీలోని ప్రొప్రైటర్ మహేష్ నేతృత్వం లో ఏర్పాటు చేసిన వెజ్ బాస్కెట్ మినీ సూపర్ మార్కెట్ లో ప్రతి ఒక్క ఐటమ్ మంచి క్వాలిటీతో ఫ్రెష్ గా రీజనబుల్ రేట్లలో లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొపరైటర్ మహేష్ మాట్లాడుతూ మా వద్ద గ్రసరీ ఐటమ్స్, స్టేషనరీ, వెజిటేబుల్స్, జిరాక్స్, కూల్ డ్రింక్స్, బ్యాటర్స్, పెరుగు, బఫెలో మిల్క్, ఆయిల్ ప్యాకెట్స్, ఫేస్ పౌడర్స్ ఫేస్ క్రీమ్స్ పర్ఫ్యూమ్స్ షాంపోస్, పికిల్స్, ప్రతి ఒక్క ఐటమ్ ఎంతో క్వాలిటీతో హైజానిక్ గా రీజనబుల్ రేట్లలో లభిస్తాయని అన్నారు.

అట్లాగే ఒక కిలోమీటర్ పరిధిలోపు ఉచిత హోమ్ డెలివరీ చేస్తామని తమ వాట్సాప్ 8187003315 నెంబర్ కు మీకు కావలసిన వస్తువులు ఆర్డర్ చేస్తే వచ్చి హోమ్ డెలివరీ చేస్తామని తెలిపారు. కావున ఒక్కసారి ఇక్కడికి నీకు నచ్చిన ఐటమ్ ను కొనుగోలు చేయాల్సిందిగా కోరారు.

# దుబ్బాకలో రైతు మృతి



యాదాద్రి జిల్లా : రామన్నపేట ఆగస్టు 6, (వన్ నేషన్) : రామన్నపేట మండలం, దుబ్బాక గ్రామానికి చెందిన రేవనాల ఐలయ్య (46) సం,రాలు ఆకస్మికంగా అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటనకు సంబంధించి రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.చేయబడింది. మృతుడి భార్యరేవనాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 05-08-2026 తేదీన సాయంత్రం సుమారు 4:30 గంటలకు ఆమె తన భర్త రేవనాల ఐలయ్య కుమార్తె శివమణితో కలిసి దుబ్బాక రోడ్డులో ఉన్న తమ వ్యవసాయ పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు పూర్తి చేసి సాయంత్రం 5:00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చారు.

అదే రోజు రాత్రి భోజనం చేసిన అనంతరం నిద్రకు సిద్ధమవుతున్న సమయంలో రేవనాల ఐలయ్య ఒక్కసారిగా నేలపై పడిపోయి, నోటి నుండి నురుగు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే రామన్నపేట ఏరియా ఆసుపత్రికి రాత్రి 10:30 గంటలకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు చికిత్స అందించినప్పటికీ, రాత్రి 11:00 గంటలకు ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.